సూర్యాపేటలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బడుగుల, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ శ్రేణులు

నేరేడుచర్ల : తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు : తెలంగాణా తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గరిడేపల్లిలో : తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి మీది

- తెలంగాణ ఔన్నత్యం, సంస్కృతిని కించపర్చిన సీఎం రేవంత్
- మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్
- సూర్యాపేటలో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

సూర్యాపేట, డిసెంబర్ 10 (నమస్తేతెలంగాణ) : రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు దేవతలా ఉండే తెలంగాణ తల్లిని రూపొందిస్తే.. ఓర్వలేని సీఎం రేవంత్‌రెడ్డి నేడు కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ సమాజ ఆత్మగౌరవాన్ని అగౌరవపర్చాడని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని క్షీరాభిషేకం చేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ఎంతో మంది కవులు, కళాకారుల చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం రూపుదిద్దుకుందన్నారు. కేసీఆర్ పాలనలో పదేళ్లు సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందితే నేడు సీఎం రేవంత్ తెలంగాణ ఔన్నత్యాన్ని కించపరిచేలా, సంస్కృతిని విచ్ఛిన్నం చేసేలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. స్వాతంత్ర్యం తరువాత భారత మాత విగ్రహం ఎలా ఏర్పాటు చేసుకున్నారో అదే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రాజీవ్‌గాంధీ, కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీభవన్‌కు పంపిస్తామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పేర్లు, గుర్తులు మార్చినంత మాత్రాన కేసీఆర్ ప్రజల గుండెల్లో వేసుకున్న ముద్రను రేవంత్‌రెడ్డి తొలగించలేడని మండి పడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి కృపాకర్, తూడి నర్సింహారావు, ఆకుల లవకుశ, ఎస్‌కే.రఫీ, బాషా మియా, బత్తుల రమేశ్, బత్తుల జాని, వల్దాస్ జాని, కిషన్‌నాయక్, సలేంద్రచారి, మర్ల చంద్రారెడ్డి, కెక్కిరేణి నాగయ్య, మామిడి అంజయ్య, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, మహిళా నాయకులు కరుణశ్రీ, మహేశ్వరి, విజయనాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహాలు మారిస్తే చరిత్ర మారదు : బీఆర్ఎస్

గరిడేపల్లి : మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాలు మారిస్తే చరిత్ర మారదన్నారు. ప్రభుత్వం మారితే తలరాతలు మారాలి కానీ తల్లుల విగ్రహాలు మారుతాయా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ సర్పంచ్‌లు కర్నాటి నాగిరెడ్డి, బాణోతు వెంకటేశ్వర్లు, కుసుమ శ్రీనివాస్‌రెడ్డి, మీసాల వెంకన్న, పంగ వీరస్వామి, మాజీ ఎంపీటీసీ మేకల స్రవంతి, పెండెం వీరయ్య గౌడ్, ప్రదాని సైదులు తదితరులున్నారు.

ఆనవాళ్లు చెరిపివేయడం ఎవరి తరం కాదు : అప్పిరెడ్డి

- నేరేడుచర్ల : రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరం కాదని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కేసీఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అనంత్ శ్రీనివాస్, నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, మర్రు శ్రీను, జిలకర రామస్వామి, లావుడ్య శ్రీనూనాయక్, కొప్పు రామకృష్ణ, బొడ్డుపల్లి సుందరయ్య, హుస్సేన్, సత్యనారాయణ, వినయరావు, బిక్కారెడ్డి, సైదిరెడ్డి ఉన్నారు.
- పాలకవీడు : ఉద్యమ కాలం నాటి తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాటికొండ వెంకట్‌రెడ్డి, రమావత్ అశోక్‌నాయక్, లక్ష్మీనారాయణ, సిద్ధు, సోమిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంభిరెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్, లచ్చిరెడ్డి, సాయి పాల్గొన్నారు.
- హుజూర్‌నగర్ : పట్టణంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ తెలంగాణ సంస్కృతిని కించపరిచేలా కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబీ, పచ్చిపాల ఉపేందర్, గుజ్జుల అంజిరెడ్డి, షేక్ అలి, రెక్కల శంబిరెడ్డి, ములకలపల్లి రాంబాబు, తోట భిక్షంనాయుడు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

తెలంగాణ తల్లిని అవమానిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : నయీమ్

- కోదాడటౌన్ : తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నయీమ్ అన్నారు. పట్టణంలో ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మేదర లలిత, కర్ల సుందర్‌బాబు, గోపాల్, అబూబకర్, మల్లయ్యగౌడ్, ఆరీఫ్, దొంగల శ్రీను, నిజాం దస్తగిరి, వెంకటనారాయణ, సైదులు, వంశీ, రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- తిరుమలగిరి : మండల కేంద్రంలోని చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సతీశ్‌కుమార్, దూపటి రవీందర్, నాయకులు ఎర్ర శ్రీను, యాకూబ్‌నాయక్, సరేందర్, ప్రవీణ్, నరేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, మల్లయ్య, శ్రీహరి, వెంకన్న, గడ్డం సోమేశ్, పరమేశ్, లింగయ్య పాల్గొన్నారు.
- మద్దిరాల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్, రావుల వెంకన్న ఉన్నారు.
- నూతనకల్ : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య ఆధ్వర్యం లో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చూడి లింగారెడ్డి, కొచ్చెర్ల బాబు, నాయకులు బత్తుల సాయిలు, మొగుళ్ల వెంకన్న, ఉప్పుల వీరుయాదవ్, మూరగుండ్ల సైదులు, వీరమల్ల యాదగిరి, సంగినేని సురేందర్, మల్లయ్య, మహేశ్ ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కోదాడలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

చివ్వెంల మండలం వల్లభాపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి : వెలుగుపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాల : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎస్ఏ రజాక్, నాయకులు

నూతనకల్ : క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్లలో ఆశా కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్

పెన్‌పహాడ్‌లో పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన ఆశ కార్యకర్తలు

ఆశా కార్యకర్తలపై దాడి అమానుషం : బీఆర్ఎస్

నేరేడుచర్ల, డిసెంబర్ 10 : తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని కోఠిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలపై ప్రభుత్వం పోలీసుల చేత దాడి చేయించడం అమానుషమని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆశా కార్యకర్తలతో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు సభలు, సమావేశాల్లో ఆశా వర్కర్ల గురించి గొప్పగా చెప్పిన సీఎం రేవంత్, ఇప్పుడు వారి కిచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో యడవెల్లి మంజుల, ఒగ్గు గురవమ్మ, యశోద, సునీత ఉన్నారు.

మఠంపల్లి : ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ మండల కార్యదర్శి సయ్యద్ రన్మియా స్థానిక పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్‌పోలియో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఆశావర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆశాకార్యకర్తల అరెస్టు

పెన్‌పహాడ్ : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు సీఐటీయూ పిలుపు మేరకు హైదరాబాద్ కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిలో కవిత, సుజాత, బేగం, సబిత, లక్ష్మి, రజిత, జ్యోతి, రాణి, రాధ, నాగలక్ష్మి, వెంకటమ్మ, సరస్వతి ఉన్నారు.

అరెస్టులను ఖండించాలి : గురూజీ

సూర్యాపేటటౌన్ : ఆశా వర్కర్లపై ప్రభుత్వ నిర్భందం, అక్రమ అరెస్టులను ఖండించాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. విధులకు వెళ్లకుండా ఆశా వర్కర్లను అరెస్టు చేయడం అన్యాయమని మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ పట్టణ అధ్యక్షురాలు గౌరీదేవి, సక్కుబాయి, కె.బైనాబాయ్, పి.ఉమ, డి.సునీత, ఎం.మణెమ్మ, పి.సైదమ్మ, సునీత, మరియమ్మ, విజయలక్ష్మి, నిర్మల, స్వర్ణలత, సరిత, నాగలక్ష్మి, జయమ్మ, వసంత ఉన్నారు.

తిరుమలగిరి : చలో అసెంబ్లీ వెళ్తున్న ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. వారిలో విజయ, కలమ్మ, భద్రమ్మ, చైతన్య, రాధ, ఏకలక్ష్మి, స్వరూప, మాధవి, మహేశ్వరి, ధనమ్మ, వినోద, శారద, లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని 14 మంది ఆశాకార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించినట్టు ఎస్ఐ వీరన్న తెలిపారు. కార్యక్రమంలో లింగమ్మ, విజయలక్ష్మీ, రేణుక అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

సూర్యాపేట : పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

తిరుమలరి : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన ఆశా కార్యకర్తలు

హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం

- హైకోర్టు న్యాయవాది బాలాజినాయక్

హుజూర్‌నగర్, డిసెంబర్ 10 : సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్‌గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజి నాయక్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దారా మనోహర్ ఆధ్వర్యంలో వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పందిరి ఎల్లారెడ్డి, లింగం కృష్ణ తదితరులున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులుర్పిస్తున్న సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది బాలాజినాయక్

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ పశ్యశ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ బాలసైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జక్కుల రమేశ్, పోత ప్రగడ శిరీష, కోలాహలం లక్ష్మణ్‌రాజు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 10 : ఆటో డ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ భవన్‌లో మంగళవారం ఆటో డ్రైవర్లతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని, వాహనాన్ని రోడ్డుకు ఎడమ వైనున నడుపాలని సూచించారు. కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి డి.మల్లయ్య, సూర్యాపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పీవీ.రాఘవులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరామ్, డిఫెన్స్ న్యాయవాదులు, ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి

మద్యానికి బానిసై.. వ్యక్తి ఆత్మహత్య

మద్దిరాల, డిసెంబర్ 10 : మండలంలోని ముకుందాపురం గ్రామంలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ వీరన్న తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కాసోజు సత్యనారాయణ (42) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. లివర్ సమస్య ఏర్పడి వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో చికిత్స తీసుకుంటున్నాడు. అయినా మార్పు రాక మద్యాన్ని మరువలేక పోయాడు. దీంతో అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో మనస్తాపానికి గురై ఇంట్లో భార్య లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

ఆటో బోల్తా.. గాయాలు

హుజూర్‌నగర్, డిసెంబర్ 10 : పట్టణంలోని భారత్ పెట్రోలియం బంక్ సమీపంలో మంగళవారం ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు.. హుజూర్ నగర్ నుంచి మఠంపల్లి మండలానికి వెళ్తున్న సర్వీస్ ఆటో పట్టణంలోని ఆటో భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులు దొంతగాని భవాని, బాల అరుణ, గోగిరెడ్డి వెంకటనర్సమ్మ, రజియ గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే 108వాహనంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్య కోసం ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

గరిడేపల్లి, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని గ్రంథాలయానికి గ్రూప్ -1, గ్రూప్-2కు సంబంధించి రూ.5వేలు విలువ గల పుస్తకాలను ఓరుగంటి అనిల్‌కుమార్-నవ్యత దంపతులు మంగళవారం గ్రంథాలయ ఇన్‌చార్జి పిట్ట శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో ఓరుగంటి వీరస్వామి, శంబయ్య, సైదులు ఉనారు.

ఈనెల 12న పోలింగ్ కేంద్రాల జాబితాపై సమావేశం

నేరేడుచర్ల, డిసెంబర్ 10 : రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఆదేశానుసారం పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై చర్చించడానికి ఈనెల 12న మండల స్థాయి సమావేశాన్ని ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సకాలంలో హాజరై సమస్యలుంటే తెలుపాలని కోరారు.

కిలోన్నర గంజాయి స్వాధీనం

- నిందితుడి అరెస్టు : డీఎస్పీ రవి

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని భీమారం రోడ్డులో అనుమానస్పదంగా బైక్‌పై సూర్యాపేట వైపు వస్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని కేజిన్నర గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రవి తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. సూర్యాపేట మండలం తాళ్లకాంపాడ్‌కు చెందిన నిడిగంటి హరికృష్ణ, పట్టణానికి చెందిన పాలబిందెల సిద్ధు స్నేహితులు. వీరికి హైదరాబాద్‌కు చెందిన శివ, ఆనంద్ తోడై అంతా కలిసి బైక్‌లపై విశాఖపట్నం దగ్గర సిలేరు ప్రాంతానికి వెళ్లి అక్కడ నుంచి గంజాయి కొనుగోలు చేస్తారు. దాన్ని సూర్యాపేట, హైదరాబాద్‌కు తీసుకెళ్లి విక్రయిస్తూ డబ్బులు సంపాదించేవారు. ఈ నెల 4న హైదరాబాద్ నుంచి శివ, ఆనంద్ రాగా, సూర్యాపేటలో హరికృష్ణ, సిద్ధు, అనోజ్‌తో కలిసి సిలేరు వెళ్లి 10 కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. ఈ నెల 8న దాన్ని బైక్‌లపై సూర్యాపేటకు తీసుకొచ్చారు. అందులో 4కేజీలను శివ, ఆనంద్ తీసుకొని హైదరాబాద్ వెళ్లారు. మిగిలిన దానిలో హరికృష్ణకు కేజీన్నర ఇచ్చి, మిగిలిన నాలుగున్న కేజీలను పాలబిందెల సిద్ధు, అనోజ్ ఇండ్లకు తీసుకెళ్లారు. హరికృష్ణ తన వద్ద ఉన్న కిలోన్నర గంజాయిని ఖమ్మంలో విక్రయించేందుకు వెళ్తుండగా పోలీస్ తనిఖీలను చూసి పారిపోతున్నాడు. వెంటనే పోలీసులు అతడిని పట్టుకొని గంజాయిని సీజ్ చేశారు. ఈ కేసులో పని చేసిన ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది కరుణాకర్, శివ, రవిని డీఎస్పీ అభినందించారు. పట్టణ సీఐ వీర రాఘవులు, ఎస్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

డ్రగ్ ఫ్రీ సూర్యాపేటగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

సూర్యాపేట, డిసెంబర్ 10 : సూర్యాపేట జిల్లాను డ్రగ్ ఫ్రీగా చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరట్‌లోని సమావేశ మందిరంలో నషా ముక్త భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్‌మెంట్‌లు కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మీనాయక్, డీఎఫ్ఓ సతీశ్, డీపీఓ నారాయణరెడ్డి, ఆర్డీఓలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, సంక్షేమ అధికారి నర్సింహారావు, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డీఈఓ అశోక్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సూర్యాపేట విద్యార్థినులు

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 10 : రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన ఎస్వీ క్రికెట్ అకాడమి బాల బాలికలు ఎంపికైనట్లు కోచ్ వి.సుధాకర్‌నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3న చౌటుప్పల్‌లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్ -17 మహిళా విభాగంలో అక్షయ, కారుణ్యశ్రీ, బాలుర విభాగంలో వినిత్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు